# గౌరి

## — ఉప్పలపాటి రూపలక్ష్మి

"ఏం పిల్లా ఏ వూరు మనది?"

చటుక్కున వెనక్కి తిరిగి చూసింది గౌరి.

"ఏ వూరు అయితే నీక్కావాలి" అంటూ నడ్డిన చెయ్యి పెట్టుకొంది.

"అబ్బో మాటలు బాగా వచ్చే" అన్నాడు మధు

"ఏం నీకు మాటలు రావా?" అంది విసురుగా.

"రావు, నేర్పుతావా?

"ఇదిగో సూడు బుల్లోడా నే వచ్చింది నీకు పాఠాలు చెప్పడానికి కాదు. తెలిసిందా?"

"మరి ఎందుకు?"

"మోసుకెళ్ళడానికి?"

"ఎవర్ని?"

"నిన్ను కాదులే. నీటిని"

"అబ్బో చాలా బాగా మాట్లాడతావే"

"నీలా దద్దమ్మననుకొన్నావా?"

"ఏయ్ నేను నీకు దద్దమ్మలాగా కనబడుతున్నానా?"

"అనుమానం లేకుండా."

"ఎంత పొగరు పిదోలే వూరికి క్రొత్తగా వచ్చావని మెత్తగా మాట్లాడితే దద్దమ్మా అంటావా"

అంటాను. అంటానే నీళ్ళు ముంచుకొంటాను."

"నీళ్లు ముంచుకొంటావేం? ముంచుకో చూద్దాం?" అన్నాడు మధు.

నుతారంగా వంగి కడవ నీటిలోకి ముంచింది గౌరి.

మధు కోపంగా గౌరి చేతిలోని మట్టి కడవను నేలకేసి కొట్టాడు. అది వెయ్యిముక్కలయింది. గౌరి కంటినిండా నీళ్లు నిండాయి.

"ఛీ, ఛీ, వన్నాసి, అసలు నాతో నీకేం పని? అసలు నువ్వు నన్నెందుకు మాట్లాడిచ్చావు? నా వూరు ఏదైతే నీకెందుకు"

అసలు నువ్వెవడవు నా కుండ బద్దలు కొట్టడానికి, నీ యబ్బదా యీ చెరువు?"

కాదు నీయబ్బదేలే" అన్నాడు మధూ వెటకారంగా.

"హూ యిదే గిన నాయబ్బదయింటే నీలాంటి ఓణ్ణి యిక్కడ కాలు పెట్టనివ్వను"

"ఇంకా నీకు తెలియదేమో ఇది మా చెరువు. మళ్ళీ ఎప్పుడైనా యిక్కడ కనిపించావో చూడు ఏం చేస్తానో" అన్నాడు మధు.

"వస్తే మళ్ళీ వుంకో కుండ బద్దలు కొడతావు అదేగా నీకు చేతనయింది" అంటూ కాళ్ళీడ్చుకొంటూ వెళ్ళిపోయింది. గౌరి. మధూకి నిజంగా నే జాలివేసి. ఆ రోజంతా గౌరి గురించే ఆలోచించాడు.

"నాలుగు రోజుల తరువాత:

"ఏయ్ పిల్లా యిలారా" అన్నాడు మధు

"ఏ మళ్ళీ యీ కడవ కూడా బద్దలు కొట్టడానికా? అంది గౌరి కోపంగా

"కాదు, ఒకమాట చెబుతాను" అన్నాడు మధూ.

"ఆ మాట ఏమిటో మూటకట్టి పంపు. తెలిసిందా?" అంది బింగాదులుపుకొంటూ. మధుకి చెప్పలేనంత నవ్వు వచ్చింది.

"ఏయ్ పిల్లా ఈ రోజు నువ్వు యింటికి ఎట్లా వెళతావో నేనూ చూస్తాగా"

"ఓస్ నువ్వు సూడకపోతే నే యింటికే ఎల్లలేనంటావా" అందిగౌరి కళ్ళు పెద్ద పెద్ద

కొని లాగడం తప్పుకాదేటి" అంది గౌరి వెక్కిరిస్తూ.

"నాకు నచ్చిన పిల్లను నాయిష్టం వచ్చి నట్టు... ఎవరేమనుకొంటే నా కెందుకు".

"మా, మంచోడివేలే బాబు."

"మంచివాడిని గాక చెడ్డవాడనని ఎవ రంటారు. అనమను చూద్దాం" అన్నాడు పెద్దపోజు పెడుతూ.

"నేనే అంటాను. ఏం సేత్తావో సెయ్యి" దొరబాబు సానా సెడ్డోడు. దొరబాబు సానా సెడ్డోడు." అంటూ కిడవ అక్కడే వదలి తుర్రుమంది గౌరి.

"ఏయ్‌గౌరి ఆగు. ఆగమంటుంటే" అంటూ గౌరి వెనకాలే పరుగు లంకించు కొన్నాడు.

"నే నాగను. నువ్వు నన్ను కొడతావు" అంటూ పకపకా నవ్వుకొంటూ, యింకా కొంచెం జోరుగా పరుగెట్టింది గౌరి.

"ఎయ్, గౌరి నిజంగా నిన్ను నేనేమి అనను ఆగు" అంటూ అక్కడే నిలబడి పోయాడు.

ఏం బాబు? నాతో పరుగెత్తలేవు" అంది గౌరి చిలిపిగా చూస్తూ.

"పరుగెత్త లేకేమీ కాదులే" అన్నాడు మధు ఏమనాలో తోచక.

"అయితే నన్ను ముట్టుకో చూద్దాం" అంది గౌరి,

"ఆటలు తరువాత కానీ. నువ్వుఇలారా" అన్నాడు మధు,

"ఆ—ఆ....ఆ పప్పులన్ని నా దగ్గిర ఉడకవులే బుల్లోడా. నువ్వే మగోడైతే నన్ను ముట్టుకో" అంది గౌరి.

"ఇదుగో గౌరి నా క్కోపం తెప్పి స్తున్నావ్" అన్నాడు మధు.

"అయితే నే ఎల్లిపోతుండాలే బాబు" అంది గౌరి బుంగ మూతి పెట్టి.

"ప్చ్" అన్నాడు మధు చిరాకుగా.

"అంటే కోపం వచ్చేసిం దన్న మాట." అంది గౌరి. మధూ దగ్గరకు నడచి వస్తూ.

"నా కోపంతో నీ కేం పనిలే. వెళతా నన్నావుగా వెళ్ళు." అన్నాడు మధు కోపంగా.

"ఏంటి బాబు నేనేదో తమాషా సేత్తె నువ్వు నిజంగానే కోపం తెచ్చుకొన్నావే" అంది గౌరి మధు ప్రక్కన కూర్చుంటూ.

"..................." మధూ ముఖం ఆ ప్రక్కకు త్రిప్పుకొన్నాడు.

"ఏంటి బాబు నిజంగానే నామీద నీ కంత కోపంగా వుందా?" అంది గౌరి అమాయ కంగా.

"అయినా మధూ మాట్లాడలేదు.

"ఏంటిబాబు. అస్సలు మాట్లాడం లేదు" అంది మధూ రెండు భుజాలమీద చేతులు వేసి.

"ఇప్పుడు మాట్లాడుతానుగా" అంటూ గౌరిని తన కౌగిట్లో బిగించాడు.

"ఛీ, పో, బాబు" అంటూ లేడిలా పరు గెత్తిపోయింది.

రోజూలాగే గౌరి కోసం కాచుకొని కూర్చున్నాడు మధు. గౌరి కనిపించి వారం రోజులయింది. ఏ రోజు కా రోజు వస్తుం దన్న ఆశతో అక్కడికివచ్చి కూర్చుం టున్నాడు.

"ఏంబాబు యీడకూసున్నావు. యియ్యాల సదువు కెల్లేదా?"

"లేదు సింగన్న. ఇప్పుడు వెళ్ళాలి" అన్నాడు మధు.

"వస్తా బాబు; యింటికాడ ఎవ్వరూలేరు" అన్నాడు సింగన్న.

"ఏం నీ కూతురు ఏమయింది?"

"గౌరికి ఒంట్లో ఏమీ బాగోలేదు బాబు. మా సెడ్డ నలతగావుంది బాబు. మూసినకన్ను తెరవకుండావుంది బాబు. అందుకే నేవచ్చా" అన్నాడు సింగన్న.

"సింగన్నా నిజంగా గౌరికి ఒంట్లో బాగో

లేదా' అన్నాడు మధు బాధగా.

"అదేంటి బాబు అట్లా అడుగుతారు కావాలంటే ఒక్కసారి మీరొచ్చి సూడండి బాబు. బాబూ అసలు దాని బతుకు సానా సెడ్డది బాబు. అది పుట్టంగనే దాని తల్లి కన్ను మూసింది. దానికి నే సంటే పంచ పానాలు ఏంటోకాని బాబు ఒక నెల్లాళ్ళ బట్టి దాన్లో అది నవ్వకోటం, దాన్లో అదే సిగ్గుపట్టం సేత్తాంది బాబు."

మధూ తనలో తానే నవ్వుకొన్నాడు.

"దానికి తొందర్లోనే ఆ మూడుముళ్లు ఏసెయ్యాలి బాబు. ఎంటో దానికి ఎట్లాంటి మొగుడు వత్తాడో ఏమొ. సానా గడుసు పిల్ల బాబు' అంటూ ఆగాడు సింగన్న.

"పెళ్లైపోతే పెంకితనం గింకితనం ఎగిరిపోతాయిలే సింగన్న" అన్నాడు మధు నవ్వుకొంటూ.

"దానికి ఎట్లా పెళ్లి అవుతుందో ఏమో బాబు" అన్నాడు సింగన్న బాధగా.

"గౌరికే సింగన్న"

"సూసినోళ్ళు అట్టాగే అంటారు బాబు. కానీ మా గూడెం గూడెం దానిమీద కచ్చ కట్టింది బాబు"

"ఎందుకు సింగన్నా" అన్నాడు మధూ ఆశ్చర్యంగా.

"ఎందుకని చెప్పను బాబు. ఓ నాడు నేను మీ యింటి కాడే పండుకొన్నాను బాబు. గుడిసెలో గౌరి ఒక్కత్తే వుంది. అది కని పెట్టిన గూడెం దొర కొడుకు రంగడు బాగా తాగొచ్చి గౌరి మీదకు వురికాడంట బాబు. దాంతో దానికి కోపం వచ్చి, సూర్లో గుచ్చి వున్న కొడవలి తీసి ఆడి మీదకు యిసిరిందంట బాబు. అదెల్లి ఆడికి తగిలింది. ఆడిప్పుడు మంచం మీద వున్నాడు బాబు. ఆడే గిన బతికితే మమ్మల్ని గూడెం నుంచి తరిమేత్తారు బాబు లేకపోతే....,లేకపోతే...." అంటూ బావురుమన్నాడు.

"ఎందుకు సింగన్నా అట్లా ఏడుస్తావు, వాళ్ళేం చెయ్యరులే" అన్నాడు మధు ఆత్రంగా.

"ఎట్టా సెప్పను బాబూ....ఎట్టా సెప్పనూ సంబరం నాడు నా బంగారు తల్లిని దేవరకి బలి యిత్తారు బాబు." అంటూ మళ్ళీ బావురుమన్నాడు.

"గౌరి ఎప్పుడూ యీ సంగతి నాతో చెప్పలేదేం" అనుకొన్నాడు మధు మనసులోనే.

"సింగన్నా రోజులు ఎప్పుడూ యిలాగే వుండవు. సింగన్నా యింట్లో గౌరి ఒక్కతే వుందో ఏమో త్వరగా వెళ్ళు. అసలే అనారోగ్యంతో వుంది" అన్నాడు మధు తొందరిస్తున్న ధోరణిలో.

* * *

"దొరబాబూ...ఓ దొరబాబు....ఆగూ.... ఆగూ...."

"మధూ గిరుక్కున వెనక్కి తిరిగి చూసాడు. "గౌరీ" అంటూ రెండు అంగల్లోనే గౌరిని చేరుకొన్నాడు.

"ఏంటి గౌరి అంత సన్నగా అయిపోయావు"

"ఏమి లేదు బాబు, మా గూడెం రంగడికి సుస్తీగా వుంటేను పట్నం ఎత్తికెళ్లాము. పట్నంనీళ్ళుపడక యిలా అయిపోయానంతే, యింకేంలేదు." అంది గౌరి తొందరపడుతూ.

"ఏంటి అతనికి జబ్బు"

"ఏంలేదుబాబు పొలంఎంట వత్తుంటేను కాలుజారి కిందకుపడ్డాడంట. సేతిలోవున్న కొడవలి యదలో గుచ్చుకొంది. అది కొద్దిగా పెమాదం సేసింది"

"అంతేనా"

"ఏంటిబాబు యియ్యాల సానా యిసిత్రంగా అడుగుతుండావే"

"విచిత్రంగా నువ్వు చెబుతున్నావు "హూ" రంగడ్ని కొట్టింది నువ్వుకాదూ

కొట్టింది నిజంచెప్పు"

"నన్నుచ్చమించుదొరా" అంటూ మధూ గుండెలమీదపడి బావురుమంది.

"వూరుకో గౌరి. సింగన్న నాకంతా చెప్పాడు, సరేకానీ గౌరి యిప్పుడు రంగడికి ఎట్టావుంది.

"పూరితిగా తగ్గిపోయిందిబాబు సంబరం నాటికి బాగా కోలుకొంటాడులే. అది సరే గానిబాబు. సంబరం యీలోపల నన్ను పట్నం తీసుకెల్లవూ పట్నం సూడాలని వుంది."

"వెళ్ళి వచ్చా నన్నేవుగా?"

"నేనెక్కడబాబు రోగంవచ్చి యింట్లోనే పడివుంటేనూ....రోగం అని చెబితే నువ్వు బాధపడతావని సెప్పలా"

"పట్నంలో నాకూ పనివుంది, ఒక పది రోజులు అక్కడవుండాల్సివస్తుంది వుంటావా మరి"

"ఓ...."

"సరే రేపే ప్రయాణమయ్యి యిక్కడికే రా తెలిసిందా. మీ అయ్య నడిగిరా. యింక నే వెళ్తానూ"

"దొరా రేపు పొద్దున్నే రమ్మంటావా?"

"ప్రొద్దున్నే రావాలి"

"రొట్టికూడా కట్టుకురానా దొరా"

"రొట్టెవద్దు పెట్టెవద్దు వొట్టిచేతులతో నే రా చీరలవీ పట్నంలో నేకొనిస్తాను." మధూ వెళ్ళిపోయాడు. గౌరికి ఏడుపు ఆగలేదు. కొంచెంసేపు అక్కడనే కూర్చుని ఏడ్చింది.

* * *

"గౌరి యింత ఆలశ్య మయిందేం" అన్నాడు మధు.

"ఎం సేయను బాబు మా అయ్యను ఒప్పిచ్చే సరికి యీయ్యాల అయింది" అంది గౌరి.

"ఎమన్నాడేమిటి"

"మొదట వద్దే అన్నాడు తరవాత చెప్ప టికో ఒప్పుకొన్నాడు లే"

"ఏమని అడిగావేమిటి."

"దొరతో నేను పట్నం ఎల్తానని అడి గాను.... అంతేకాదు మన సంగతి కూడా సెప్పాను" అంది గౌరి తల వంచుకొంటూ

"మన సంగతా" అన్నాడు మధు ఎమీ తెలియని వాడిలా.

"పో బాబు రోజు రోజుకి నువ్వు మరి తుంటరోడివై పోతున్నావు. అదే మనసేమ సంగతి" అంటూ ముఖానికి రెండు చేతులూ అడ్డు పెట్టుకొంది.

"ఒప్పుకొన్నాడా?"

"రోజులు బాగుంటే. తన సేతులమీద గానే మనువు జరిపిత్తానన్నాడు బాబు."

"సరేలే పద రైలుకు టైం అవుతోంది" అంటూ గౌరిని రైల్వేస్టేషన్‌కు తీసుకెళ్ళాడు.

* * *

"గౌరి బజారుకు పోదామా"

"ఊహూ నేను రాను బాబు"

"మరెందు కొచ్చావ్ పట్నానికి"

"బజార్లు తిరగటానికే నేంటి నేనిక్కడికి వచ్చింది?"

"మరెందుకు?"

"హాయిగా రెండురోజులు నీతో కలసి వుండాలనే బాబు"

"బజారుకు వెళితే నిన్నెవరయినా ఎత్తుకు పోతారా. నేనూ నీ ప్రక్కనే వుంటాగా"

"వద్దులే బాబు నాకు సిగ్గేత్తాది"

"సరేలే. నేనుకూడా వెళ్ళనులే, నీ తోనే వుంటాను సరేనా."

"అట్టాగేలే, పదా కూడు తిందాం"

"వూహూ నా కప్పుడే వద్దు. నేను సరిగ్గా పది గంటలకు తింటాను. ఆరు గంటలకే తింటే మళ్ళీ అర్ధరాత్రికాడ ఆకలవుతుంది."

"నువ్వు తినేయాలకి నేను సగం నిద్దర పోతా.

"నీతో నేనుకూడా...."

"ఛీ! ఛీ! నువ్వెంత అల్లరోడివి బాబు."

"గౌరీ ఎందుకూ ఏడుస్తావు. మనం ఎం

లేదా' అన్నాడు మధు బాధగా.

"అదేంటి బాబు అట్లా అడుగుతారు కావాలంటే ఒక్కసారి మీరేవచ్చి సూడండి బాబు. బాబూ అసలు దాని బతుకు సానా సెడ్డది బాబు. అది పుట్టంగనే దాని తల్లి కన్ను మూసింది. దానికి నేనంటే పంచ పానాలు ఎంటోకాని బాబు ఒక నెల్లాళ్ళు బట్టి దాన్లో అది నవ్వకోటం, దాన్లో అదే సిగ్గుపట్టం సేత్తాంది బాబు."

మధూ తనలో తానే నవ్వుకొన్నాడు.

"దానికి తొందర్లోనే ఆ మూడుముళ్లు ఏసెయ్యాలి బాబు. ఎంటో దానికి ఎట్లాంటి మొగుడు వత్తాడో ఏమొ. సానా గడుసు పిల్ల బాబు' అంటూ ఆగాడు సింగన్న.

"పెళ్ళైపోతే పెంకితనం గింకితనం ఎగిరి పోతాయిలే సింగన్న" అన్నాడు మధు నవ్వుకొంటూ.

"దానికి ఎట్లా పెల్లి అవుతుందో ఏమో బాబు" అన్నాడు సింగన్న బాధగా.

"గౌరికే సింగన్న"

"సూసినోళ్ళు అట్టాగే అంటారు బాబు. కానీ మా గూడెం గూడెం దానిమీద కచ్చ కట్టింది బాబు"

"ఎందుకు సింగన్నా" అన్నాడు మధూ ఆశ్చర్యంగా.

"ఎందుకని చెప్పను బాబు. ఓ నాడు నేను మీ యింటి కాడే పండుకొన్నాను బాబు. గుడిసెలో గౌరి ఒక్కత్తే వుంది. అది కని పెట్టిన గూడెం దొర కొడుకు రంగడు బాగా తాగొచ్చి గౌరీ మీదకు వురికాడంట బాబు. దాంతో దానికి కోపం వచ్చి, సూర్లో గుచ్చి వున్న కొడవలి తీసి ఆడి మీదకు యిసిరిందంట బాబు. అదెల్లి ఆడికి తగిలింది. ఆడిప్పుడు మంచం మీద వున్నాడు బాబు. ఆడే గీన బతికితే మమ్మల్ని గూడెం నుంచి తరిమేత్తారు బాబు లేకపోతే...., లేకపోతే...." అంటూ బావురుమన్నాడు.

"ఎందుకు సింగన్నా అట్లా ఏడుస్తావు. వాళ్ళేం చెయ్యరులే" అన్నాడు మధు ఆత్రంగా.

"ఎట్టా సెప్పను బాబూ....ఎట్టా సెప్పనూ సంబరం నాడు నా బంగారు తల్లిని దేవరకి బలి యిత్తారు బాబు." అంటూ మళ్ళీ బావురుమన్నాడు.

"గౌరి ఎప్పుడూ యీ సంగతి నాతో చెప్పలేదేం" అనుకొన్నాడు మధు మనసులోనే.

"సింగన్నా రోజులు ఎప్పుడూ యిలాగే వుండవు. సింగన్నా యింట్లో గౌరి ఒక్కతే వుందో ఏమో త్వరగా వెళ్ళు. అసలే అనారోగ్యంతో వుంది" అన్నాడు మధు తొందరిస్తున్న ధోరణిలో.

* * *

"దొరబాబూ...ఓ దొరబాబు....ఆగూ.... ఆగూ...."

"మధూ గిరుక్కున వెనక్కి తిరిగి చూసాడు. "గౌరీ" అంటూ రెండు అంగల్లోనే గౌరిని చేరుకొన్నాడు.

"ఎంటి గౌరి అంత సన్నగా అయిపోయావూ"

"ఏమి లేదు బాబు, మా గూడెం రంగడికి సుస్తీగా వుంటేను పట్నం ఎత్తికెల్లాము. పట్నంనీళ్ళుపడక యిలా అయి పోయానంతే, యింకేంలేదు." అంది గౌరి తొందరపడుతూ.

"ఎంటి అతనికి జబ్బు"

"ఎంలేదుబాబు పొలఎంట వత్తుంటేను కాలుజారి కిందకుపడ్డాడంట. సేతిలోవున్న కొడవలి యదలో గుచ్చుకొంది. అది కొద్దిగా పెమాదం సేసింది"

"అంతేనా"

"ఎంటిబాబు యియ్యాల సానా యిసిత్రంగా అడుగుతుండావే"

"విచిత్రంగా నువ్వు చెబుతున్నావు "హూ" రంగడిన్ని కొట్టింది నువ్వు కాదూ

తప్పుచేసామని?

"ఇంకా ఏం చేయాలి బాబు. పెళ్ళి కాకుండానే బాబుజారాను. ఈ చెడిన దాని ముఖం మా అయ్య చూడదు బాబు. చూసినా నేను చూపెట్టలేను. బాబూ" మధు గుండెల మీద పడి బావురు మంది.

"ఒప్పే అందుకా నువ్వు బాధ పడేది. గౌరీ మన మనసులు ఎప్పుడయితే ఏకమయ్యాయో అప్పుడే మనం భార్యా భర్తలమయ్యాము. యిక లోకం దృష్టిలోనేగా కావలసింది. యింకా ఒక్కనెల ఆగు, ఆ తరువాత యింక దేనికీ భయపడ నక్కర లేదు."

"ఏంటో బాబు, నాకు మళ్ళీ తిరిగి గూడానికి ఎల్లబుద్ధి కావటంలేదు. నీతోనే వుండి పోవాలి అని పిత్తాంది బాబు."

"వుండిపో"

"అమ్మో మరి మా అయ్యో."

"పదిరోజులేగా, మీ అయ్యను చూడకుండా వుండలేవా?"

"వుండ లేను బాబు. నేను రేపే ఎల్లిపోతా."

"నన్ను వదిలిపెట్టి వెళ్ళిపోతావా."

"ఎల్లక తప్పదు బాబు. మా అయ్యమీద మా పెద్ద మనేదగా వుంది బాబు నన్ను పట్నం పంపించాడని మా అయ్యను ఎంత చిత్రహింస పెడుతున్నాడో ఆ గూడెం దొర. బాబు ఒకయాల నేను అటాత్తుగా సచ్చిపోయాననుకో. ఏం సేత్తావు బాబు."

"ఏయ్ గౌరీ. ఇంకోసారి నీ నోటవెంట ఆ మాట వచ్చిందంటే చూడు ఏంచేస్తానో."

"ఏం చేసినా ఫరవాలేదు బాబు. నా కోరికలన్నీ తీరిపోయాయి, ఇంక మిగిలిందల్లా ఒకే కోరిక బాబు."

"ఏమిటది?"

"ఏమిలేదు బాబు. నీ బంగారు హస్తాలతో నా మెడలో తాళిబొట్టు కట్టిచ్చుకోవాలి. అంతే అదే నా కోరిక." దానికోసమైనా నేను సచ్చిపోకుండా వుంటాను బాబు"

"ఈ రోజు నీ కేమైనా పిచ్చి పట్టిందా గౌరి."

"......................"

* * *

"ఏయ్ గౌరి లే. ట్రైనుకి టైం అయిపోతూంది లే."

"ఊహు నేను లేను బాబు. రాత్రి సానా పొద్దోయియాక పండుకొన్నాను."

"నా కెందుకులే ట్రైను వెళ్ళిపోతోంది." గభాలున లేచి కూచుంది.

"ఏంటి బాబు అప్పుడే లేపేశావు?"

"అప్పుడే ఏమిటే పదిన్నరఅయితేనూ."

"సరేలే నేను మొకం కడుక్కొత్తా, నువ్వు వెళ్ళి కాఫీనీళ్ళు పట్రా."

"ఎప్పుడో తెచ్చి పెట్టాను. కానీ... నువ్వే తొందరగా ముఖం కడుక్కురా."

గౌరి ముఖం కడుక్కొనివచ్చి తీరిగ్గా కూర్చుంది.

"ఏంటమ్మా గౌరమ్మా తీరిగ్గా కూర్చున్నావు. బట్టలు సర్దుకోవా?

"ఊహూ" నేనేమి పట్టుకెల్లను బాబు, ఒక్క సీరిమాత్రం కట్టుకెల్తా.

"నీ చీరలన్నీ నేను పట్టుకుంటానా?

"వద్దులే, నీకెందుకంత భారం. నేనే తీసికెల్తాలే బాబు"

"ఏయ్ ఏయ్, ఏమిటి అన్నిచీరలు పెట్టేస్తున్నావు, కట్టుకోవడానికి చీర తీసుకోవా? అదుగో ఆ ఫారిన్ సెలెక్ట చీర తీసి బయట పెట్టుకో"

"అదేంటో నాకు తెలియదు గాని నువ్వే తీసిపెట్టు. అంతలో నేనెల్లి తానం చేసి వత్తా"

"బాగానే వుంది నీ ఐడియా, సరే సరే. వెళ్ళువెళ్ళు"

"ఏంది? యింత పలుసని చీర ఎట్ల కట్టి

కోవాలి బాబు"

"యిలారా కట్టి చూపిస్తాను."

"పో బాబు నీతో ఏదన్నా కష్టమే. నాకు యీ సీరవద్దు. బాగా మొద్దుసీర యివ్వు బాబు"

"కట్టుకొంటే ఆ చీర కట్టుకో. లేకపోతే మానెయ్యి. అంతేగానీ వేరే చీర మాత్రం నేనివ్వను"

"ఎంత మొండోడో సెప్పలేము బాబు ఛీ, ఛీ యిట్టాటోడ్ని ఎట్టా కట్టుకోవాలో ఏమో" అనుకొంటు ఆ చీరకట్టుకొని బయటికి వచ్చింది గౌరి.

"అబ్బా ఆచీరలో నువ్వెంత బాగున్నావో తెలుసా?"

"ఎంత బాగున్నానేటి?"

"సూటిగా నాకళ్ళల్లోకి చూడు. ఎట్టా వున్నావో అవే చెబుతాయి"

"అబ్బబ్బ వదులు బాబు. రైలు టైం అయిపోతాంది"

"ఊహూ వదలను. వదిలితే నువ్వునన్ను వదిలివెళ్ళిపోతావు. అప్పుడు నేను ఒంటరివాడిని అయిపోతాను గౌరి ఎప్పుడూ యిలాగే వుండిపోతే___"

"యిలాగే వుండిపోతే అక్కడ రైలూ ఎల్లిపోద్ది. నాకు మనేదా పెరిగిపోద్ది."

"గౌరీ ఈ రోజు నువ్వు చాలా వింతగా మాట్లాడుతున్నావు తెలుసా?"

"బాబు, మనసు ఎప్పుడూ ఒకే లాగా వుంటే ఎట్టా సెప్పు"

"అబ్బో పట్నంలో పట్టు మని పది రోజులైనా లేవు. చాలా చాలా మాటలు నేర్చుకొన్నావే సరేలే నే వెళ్ళి రిక్షా పిల్చుకొని వస్తాను. నువ్వురెడీగా వుండు"

మధూ గౌరీని రైలెక్కించాడు. గౌరి మధూ ముఖంలోకి చూస్తూ కూర్చుంది.

"ఏంటి గౌరి అలా కూర్చున్నావు?"

"అబ్బే, ఏమీలేదు బాబు" అంటూ కంటి నిండా నీళ్ళు నింపుకొంది

"ఏయ్ గౌరి ఎందుకలా ఏడుస్తావు. యింక రెండు రోజుల్లో నేనూ వచ్చేస్తాగా"

"బాబు. నేను నువ్వువచ్చేలోపలే సచ్చిపోతే........" ఆఖరుకి యీ మాట మాత్రం అనగలిగింది. అంతలోనే రైలు కదిలింది.

మధూ గౌరీని పంపించి తన గదికి చేరుకొన్నాడు.

సంబరం మహా జోరుగా సాగుతూంది. గౌరినీ ఒకగుడెసెలో బంధించి పడవేసారు. రంగడు గౌరీ దగ్గరకు వచ్చాడు.

"ఏందె గౌరీ!ఆలోసిత్తుండావ్" అన్నాడు రంగడు.

"నేను సత్తే నువ్వు సంతోసిత్తావో, ధుక్కిత్తావోనని" అంది వాడి వంక కొరకొరచూ చూస్తూ.

"నువ్వసలు సావడమెందుకే. నన్ను సేసుకొంటానని మాట యివ్వు. నిన్ను లచ్చిమ్మీద నడిపిత్తాను.

"దానిమీద నువ్వే పదిసార్లు నడువు. నా పానాలు పోయినా నిన్ను సేసుకోను."

"నువ్వు నన్ను సేసుకోపోతే, నిన్ను నేను సేసుకొంటాలే"

"ఎదవసచ్చినోడా! ఆ మాట అనడానికి సిగ్గులేదూ" అంది వణకుతున్న కంఠంతో.

"సిగ్గెందుకే నాయ్యాలి." అన్నాడు మీదకు వురికేలా చూస్తూ.

"మావా, నన్నెందుకిట్టా బాధ పెడతావ్? నేను సెడిపోయిన దాన్నని తెలిసి కూడా నా కోసం ఎందు కొశపడతావ్?" అంటూ ప్రాధేయ పడినట్లడిగింది గౌరి.

"నాయ్యాలి, యీయ్యాల నీ కెట్టాగూ సావు మూడిందిలే." అంటూ వెళ్ళిపోయాడు

రంగడు.

సింగన్న వచ్చాడు.

"గౌరమ్మా నా మాటిని రంగడ్ని చేసుకో తల్లీ."

"అయ్యా నువ్వేనా ఆ మాటనేది? అట్టా అనపద్దయ్యా."

"నచ్చి ఆ దొరను సాధించు కోగలవా చెప్పు"

"అయ్యా.... అయ్యా....ఒక్క సాయం సేసి పెట్టయ్యా."

"ఎంటి తల్లీ అది."

"ఆ దొర పూర్నుండి వచ్చాడేమో..."

"వత్తేమాత్రం ఏం సేయగలదమ్మా"

"ఏమి సెయ్యనక్కర్లేదు, ఒక్కసారి నాకు గనబడి ఎల్లమనయ్యా"

"గౌరమ్మ నీకేమైనా పిచ్చా, ఆ దొర యిటొకొత్తే నీతోపాటు ఆ దొరనుకూడా నరికేత్తారు."

"అయ్యా నాకింకేం సెప్పకు. ఒక్కసారి నా దొరను సూడాలి నేను. ఎల్లయ్యా! ఎల్లి ఏమని చెబుతావో తెలుసా? "మధుబాబూ నీ గౌరిని యియ్యాలే దేవరకు బలి యిత్తిండారు, నిన్ను ఒక్కసారి సూడాలి అంటాంది, నిన్ను తప్పకుండా రమ్మంది, ఒక్కసారి దాని ముఖం సూసి పొమ్మంటాంది అని సెప్పయ్యా" అంటూ బావురుమంది.

సింగన్న చరచరా మధు వాళ్ళ యింటికి వెళ్ళాడు.

"ఎం సింగన్న యిటు వచ్చావు" అన్నాడు మధూ తండ్రి.

"మధు బాబుగారు వున్నారా బాబు" అన్నాడు ఖంగారుగా.

"పట్నంనుంచి రాత్రే వచ్చాడు, నిద్ర పోతున్నాడు లేపమంటావా?" అంటూనే "మధూ, మధూ" అంటూ కేకవేశాడు.

మధూ కళ్ళు నలుపుకొంటూ హాల్లోకి వచ్చాడు. సింగన్నను చూడగానే మత్తు ఎగిరిపోయింది.

"ఏం సింగన్నా బాగున్నావా?"

"నా, బాక్కింగాని బాబు, మీతో కొత్త మాట్టాడాలి. యిపతలికి వత్తారా బాబు" అంటూనే మధు చేతిని పట్టుకొని బయటికి యీడ్చుకు వచ్చాడు.

"నీ గౌరి యియ్యాల ఎల్లి పోతుంది బాబు"

"ఎక్కడికి"

"ఎవ్వరికీ కనబడని చోటికి బాబూ" అంటూ బావురు మన్నాడు.

గౌరికేం ఫర్వాలేదు. కంగారు పడకు. నేను అన్ని ఏర్పాట్లు పట్నంలో చేసే వచ్చాను. పద అన్నాడు మధు.

గౌరికి మెడనిండా పూల హారాలువేసారు. ఒక ప్రక్క గూడెం దొర, మరొక ప్రక్క రంగడు, మధ్యలో గౌరి, ముగ్గురూ దేవికి కొద్ది దూరంలో నిలబడ్డారు. గూడెం దొర చేతిలోని కత్తి తళ తళా మెరుస్తూవుంది. నీళ్ళు నిండిన గౌరి కళ్ళు మిల మిల మెరుస్తున్నాయి.

"గౌరి అంటూ సంబరం సాగుతున్న చోటికి వచ్చాడు మధు. వెనకనిలబడ్డ సింగన్న నిలువునా వణికి పోతున్నాడు.

అంతలోనే పోలీసు వాన్ అక్కడికి హఠాత్తుగా వచ్చింది. రంగడ్ని వాడి ముఠానీ వాన్ ఎక్కించారు పోలీసులు.

"బాబూ" అంటూ మధు ఎదపై గౌరి వాలిపోయింది. సింగన్న కళ్ళలో ఆనంద భాష్పాలు మెరిశాయి.